
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 74 | శనివారం 6 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం

## ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో

# మనదే అగ్రస్థానం




- దేశంలోని రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం ఏపీ నుంచే
- రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం
- పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి
- 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్' వర్క్‌షాప్‌లో సీఎం

**అమరావతి**

సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పతుల నాణ్యత పెంచుతామన్నారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొన్నారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ఆక్వా ఉత్పత్తుల - మిగతా 3లో



## మరో మైలురాయికి చేరుకున్న

# విశాఖ పోర్ట్

- ఎల్-2 గ్రీన్ పోర్ట్ గుర్తింపు
- ఎల్-2 గ్రీన్ పోర్ట్' గుర్తింపును సాధించిన విశాఖపట్నం పోర్ట్
- ర్యావరణ అనుకూల సాంకేతికతలను ప్రోత్సహించడంలో ఉత్తమ పనితీరు -100% హరిత శక్తిని వినియోగిస్తూ పూర్తిగా సౌరశక్తితో పనిచేస్తున్న ప్రధాన భారతీయ ఓడరేవులో అగ్రస్థానం

**అమరావతి**

పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న విశాఖప ట్నం పోర్ట్ అథారిటీ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రతిష్టాత్మక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఈఎస్జీ అండ్ సర్క్యులారిటీ' సంస్థ నుంచి విశాఖ 'ఎల్-2 గ్రీన్ పోర్ట్' గుర్తింపును సొంతం చేసుకుంది. కేవలం వ్యాపార లావాదేవీలకే పరిమితం - మిగతా 3లో



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

## లాసెట్‌లో మావోయిస్టు

# మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు





## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

**హైదరాబాద్**

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుం దని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా - మిగతా 3లో



## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

## వెరిఫికేషన్ కాల్ లెటర్ వస్తే

# జాబ్ వచ్చినట్లు కాదు



- అధికారుల క్లారిటీ
- డీఎస్సీ నియామకాలపై వస్తున్న అవాస్తవాలను ఖండించిన జీఏడీ, విద్యా శాఖ ఉన్నతాధికారులు
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలుపై పూర్తి స్పష్టత
- సుప్రీంకోర్టు తీర్పు, జీవో 77 మేరకే ఎంపిక ప్రక్రియ

**అమరావతి**

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్‌పై వస్తున్న వదంతులను ప్రభుత్వం ఖండించింది. ఈ నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జీఏడీ, విద్యా శాఖ, క్రీడా శాఖల ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. నిబంధనల విషయంలో ఎక్కడా ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని స్పష్టం చేశారు. - మిగతా 3లో

# వెరిఫికేషన్ కాల్ లెటర్ వస్తే జాబ్ వచ్చినట్లు కాదు

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించామని వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మీడియాతో మాట్లాడి పలు కీలక విషయాలపై పూర్తి వివరణ ఇచ్చారు.



**కొత్త విధానం వల్లే గందరగోళం**

రాష్ట్రంలో తొలిసారిగా కొత్త విధానంలో ఇంత భారీ స్థాయిలో డీఎస్సీ రిక్రూట్‌మెంట్ చేపట్టారు. దీనివల్లే అభ్యర్థుల్లో కొంత గందరగోళం నెలకొని ఉండొచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. గత కొద్ది రోజుల నుంచి హారిజాంటల్ రిజర్వేషన్ల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్టికల్ రిజర్వేషన్లు, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలు విధానం పూర్తిగా వేర్వేరుగా ఉంటుందని అభ్యర్థులు గమనించాలన్నారు.

**జీవో 77 ఆధారంగానే నియామకాలు**

గత ప్రభుత్వం 2023 ఆగస్టు 2వ తేదీన హారిజాంటల్ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 77ను జారీ చేసింది. ఆ జీవోలో పొందుపరిచిన నిబంధనల ఆధారంగానే డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టారు. ఈ కొత్త పద్ధతి ప్రకారం హారిజాంటల్ రిజర్వేషన్లకు స్థిరమైన (ఫిక్స్‌డ్) రోస్టర్ పాయింట్లు ఉండవు. ఈ విషయాన్ని అభ్యర్థులు అర్థం చేసుకోవాలని జీఏడీ-సర్వీసెస్ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్ సూచించారు. ఇంత పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్ చేపట్టడం, అందులోనూ కొత్త నిబంధనలు అమలు చేయడం ఇదే తొలిసారి అని ఆయన గుర్తుచేశారు.

**సుప్రీంకోర్టు తీర్పు మేరకే ఎంపిక**

డీఎస్సీ నియామకాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, మార్గదర్శకాలను పక్కాగా అమలు చేశారు. వర్టికల్ రిజర్వేషన్ విధానాన్ని క్రమపద్ధతిలో పాటించారు. మెరిట్ లిస్ట్ ఆధారంగానే పోస్టుల భర్తీ జరిగింది. ఏ కేటగిరీకి చెందిన పోస్టులను, ఆ కేటగిరీ అభ్యర్థులకే కేటాయించారు. ఎవరికైనా అసంతృప్తి ఉంటే, తమకు ఉద్యోగం ఎందుకు రాలేదో కారణాలను అభ్యర్థులు స్పష్టంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు.

**స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాపై స్పష్టత**

స్పోర్ట్స్ (క్రీడలు), దివ్యాంగుల కోటా పోస్టుల భర్తీపై కూడా అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఈ విభాగాలకు రోస్టర్ పాయింట్లు ఉంటాయి. అయితే గతంలో స్పోర్ట్స్ కోటాకు సెపరేట్ పాయింట్ ఉండేది. కానీ, ఇప్పుడు ఆ విధానం లేదు. అలాగే, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏ పోస్టు ఎవరికో ముందుగానే చెప్పే పద్ధతి ఇప్పుడు అమలులో లేదని స్పష్టం చేశారు. ఎవరు ఏ కేటగిరీ నుంచి ఎంపికైతే, ఆ కేటగిరీలోనే పోస్టు భర్తీ చేస్తామని తెలిపారు.

**కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు**

చాలా మంది అభ్యర్థులకు కాల్ లెటర్ వచ్చినా ఎందుకు సెలెక్ట్ కాలేదన్న అనుమానాలు ఉన్నాయి. అభ్యర్థులకు మొదట వచ్చింది కేవలం 'సర్టిఫికెట్ వెరిఫికేషన్ కాల్ లెటర్' మాత్రమేనని అధికారులు చెప్పారు. దాన్ని చూసి ఉద్యోగం వచ్చేసిందని భావించడం సరికాదన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న ఎవరైనా రెండు, మూడు చోట్ల (వేర్వేరు పోస్టులకు) ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. కానీ, ఆ అభ్యర్థి ఏదో ఒక చోట మాత్రమే ఉద్యోగంలో చేరతాడు. అప్పుడు మిగిలిన పోస్టుల్లో మార్పులు వస్తాయి. ఇలాంటి సాంకేతిక కారణాల వల్లే వెరిఫికేషన్‌కు వెళ్లిన అందరికీ ఉద్యోగాలు రావు అని అధికారులు వివరించారు. ఏదేమైనా ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ఒక్క చిన్న తప్పు కూడా జరగలేదని, అర్హులైన వారికే పోస్టులు దక్కాయని ఎస్ఎస్ రావత్, కోన శశిధర్ తెలిపారు.

# లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ) న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. దీనికోసం ఇటీవల ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలు రాశారు. ఆ ఫలితాలు గురువారం విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.



**ఇటీవల ఇంటర్ పరీక్షకు హాజరు**

దేవ్‌జీ 1980-82 సంవత్సరాల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదివారు. అయితే ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో ఆయన ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతిని తీసుకున్నారు. మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్యలో చేరాలనే కోరికతో ఈ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సాధించారు. 57 మార్కులతో 349వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.

**ఫలితాలు విడుదల చేసిన ఉన్నతాధికారులు**

తెలంగాణ లాసెట్, తెలంగాణ పీజీఎల్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్), మూడు, ఐదు సంవత్సరాల లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్) ప్రవేశ పరీక్షలను ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 18న నిర్వహించింది.

**లాసెట్ ఫలితాలిలా**

లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సుమారుగా 73 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈసారి 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 54,374 మంది ఈ పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది ఉండగా ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించారని వెల్లడించారు.

అసలెవరీ దేవ్‌జీ

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెంది తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్? జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్?వార్? కార్యక్రమానికి ఆసక్తుడై దానిలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. అనంతరం తిప్పిరి తిరుపతి ఉద్యమంలోకి ప్రవేశించారు.


**అనేక పేర్లతో చలామణి అవుతూ**

తెలుగు, హిందీ, గోండి భాషల్లో దేవ్?జీ అనర్గళంగా మాట్లాడగలరు. ఈయన దేవ్‌జీ, సుదర్శన్?, సంజీవ్?, కుమ్మదాదా అనే ఇరత పేర్లతో చెలామణి అయ్యారు. దేవ్?జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. తర్వాత ఏరియా, డివిజినల్ కమాండర్?గా అనేక పదవుల్లో పనిచేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ గతంలో పనిచేశారు. సెంట్రల్ రీజినల్ బ్యూరో(సీఆర్‌బీ)కు దేవ్?జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు

-మొదటిపేజీ తరువాయి

చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు. తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి.ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.



## ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో మనదే అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో ఆక్వా ఉత్పత్తులు మరింత పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలని కోరారు. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్ని విధాలా అనుకూలమని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయని, ఎప్పుడైనా తనను కలవొచ్చని సీఎం చెప్పారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో మనదే అగ్రస్థానం అని చంద్రబాబు అన్నారు. ఆక్వా ఉత్పతుల్లో చైనా, నార్వే, ఈక్వెడార్, వియత్నాం, చిలీ ముందున్నాయని గుర్తు చేశారు. ఏపీలో ఆక్వా ఉత్పత్తులు పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలన్నారు. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలంగా ఉందన్నారు. ఆక్వా ఉత్పత్తి కేంద్రాలుగా విశాఖ, భీమవరం, కాకినాడ, నెల్లూరు, కృష్ణపట్నం ఉన్నాయని తెలిపారు. రైతుల పొలాల్లో తీసిన కుంటలు కూడా సంపద సృష్టిస్తున్నాయని గుర్తు చేశారు.

**పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా కలవవచ్చు**

" స్థిరమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తాం. పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. పారిశ్రామికవేత్తలు నన్ను ఎప్పుడైనా కలవవచ్చు, ఫోన్ చేసి రావచ్చు. కాలుష్యం పెరగకుండా చూసుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. ప్రజల ఆహార అలవాట్లలో పెనుమార్పులు వస్తున్నాయి. కార్యాలయాలకు కూడా సైకిళ్లపై వెళ్లాలని కోరుతున్నా. కేంద్రం కూడా అనేక పర్యావరణహిత పథకాలు తెచ్చింది" అని చంద్రబాబు వివరించారు. "సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంచుతాం. సముద్ర ఉత్పత్తుల్లో రెండో స్థానంలో ఉన్నాం. ఎగుమతుల్లో గతేడాది కంటే రెట్టింపు స్థాయిలో ఉన్నాం. 5 శాతం నుంచి పదేళ్లలో 70 శాతానికి పెరుగుదల కనిపించింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతులు చేసే స్థాయికి వెళ్లాం. దేశంలోని చేపల ఉత్పత్తిలో 28 శాతం ఏపీ నుంచే. దేశంలోని రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం ఏపీ నుంచే. దేశంలోని సీఫుడ్ ఆదాయంలో 38 శాతం ఏపీ నుంచే వస్తుంది. 21వ శతాబ్దం ప్రధాని మోదీది. వచ్చే శతాబ్దం పూర్తిగా భారత్‌దే. వచ్చే శతాబ్దం నాటికి అన్ని రంగాల్లో భారత్ ముందుంటుంది."

**2030కి 90 ఎయిర్‌పోర్టులు**

దేశంలో సముద్ర ఉత్పత్తుల్లో ఏపీ అగ్రగామిగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. "ప్రధాని మోదీ ఆశయాలను నెరవేర్చే దిశగా పని చేస్తున్నాం. విశాఖకు 40 కి.మీ. దూరంలో భోగాపురం ఎయిర్‌పోర్టు మోడల్ కూడా ఫ్లై ఫిష్‌గా పెట్టాం. సివిల్ ఏవియేషన్‌లో కార్గో విప్లవాత్మక మార్పులు. 2030కి 90 ఎయిర్‌పోర్టులు నిర్మించుకుంటున్నాం. మన దేశీయ మామిడిపండ్లకు ప్రపంచం మొత్తం మార్కెట్ ఉంది" అని కేంద్ర మంత్రి రామ్మోహన్?నాయుడు అన్నారు.

## మరో మైలురాయికి చేరుకున్న విశాఖ పోర్ట్

-మొదటిపేజీ తరువాయి

కాకుండా ప్రకృతిని కాపాడుతూ పారిశ్రామిక వృద్ధిని సాధించవచ్చని ఈ అవార్డు ద్వారా విశాఖ పోర్ట్ నిరూపించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంపై పోర్ట్ ఉన్నతాధికారులు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంధన సామర్థ్యాన్ని గరిష్టంగా పెంచడం సాంప్రదాయ ఇంధనాలకు స్వస్తి చెప్పి పునరుత్పాదక ఇంధనాన్ని వినియోగించడం, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ చేపట్టడం, కాలుష్య నియంత్రణలో కఠినమైన ప్రమాణాలు పాటించడం వంటి అంశాల ఆధారంగా ఈ సర్టిఫికేషన్ ఇస్తారు. వీటితో పాటు సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, హానికర ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ అనుకూల అత్యాధునిక సాంకేతికతలను ప్రోత్సహించే ఓడరేవులకు మాత్రమే ఈ అత్యుత్తమ 'గ్రీన్ పోర్ట్' గుర్తింపు లభిస్తుంది. పర్యావరణ పరిరక్షణలో విశాఖ పోర్ట్ అసాధారణ మైలురాళ్లు విశాఖపట్నం పోర్ట్ పర్యావరణ హితం కోసం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలు దేశంలోని ఇతర పోర్టులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

100% హరిత శక్తి: పూర్తిగా సౌరశక్తితో నడుస్తూ 100% హరిత శక్తిని వినియోగిస్తున్న ప్రధాన భారతీయ ఓడరేవుల జాబితాలో విశాఖపట్నం అగ్రస్థానంలో నిలిచింది.

మెగా ప్లాంటేషన్ డ్రైవ్: పచ్చదనాన్ని పెంపొందించేందుకు 2024 నుంచి 2027 నాటికి ఒక మిలియన్ (10 లక్షలు) మొక్కలను నాటడమే లక్ష్యంగా భారీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

వ్యర్థజలాల శుద్ధీకరణ: పోర్ట్ ప్రాంగణంలో ప్రతిరోజూ 10 మిలియన్ లీటర్ల (మీఁణ) సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని (ూఖూ), 400 కిలో లీటర్ల (ఖుణ) సామర్థ్యం గల వ్యర్థజల శుద్ధి కర్మాగారాలను (జుూ) విజయవంతంగా నిర్వహిస్తోంది.

నీటి పునర్వినియోగం: ఇక్కడ శుద్ధి చేసిన నీటిని వృథా చేయకుండా కార్గో యార్డులలో, పోర్ట్ రోడ్లపై దుమ్ము లేవకుండా (ఐబర్ ూబజూజూతీవంంఅశీఅ) చల్లడానికి ఉపయోగిస్తున్నారు.

సముద్ర స్వచ్ఛత: నగర డ్రైన్‌ల ద్వారా సముద్రంలోకి వచ్చి చేరే ప్లాస్టిక్ వంటి దాదాపు 1,398 మెట్రిక్ టన్నుల తేలియాడే వ్యర్థాలను పోర్ట్ యాజమాన్యం ఏటా తొలగిస్తూ సముద్ర జీవులను కాపాడుతోంది.

రైల్వే విద్యుదీకరణ: రవాణా రంగంలో ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా పోర్ట్ తన అంతర్గత రైల్వే కనెక్టివిటీలో 95% పైగా విద్యుదీకరణను పూర్తి చేసింది.

తీరప్రాంత రక్షణ: పర్యావరణాన్ని సంరక్షించేందుకు సముద్ర తీర కోతను అరికట్టేందుకు, ఏటా సుమారు రూ. 20 కోట్ల భారీ బడ్జెట్‌ను ఖర్చు చేస్తోంది .

ఆధునిక మౌలిక వసతులు: బొగ్గు, ఇతర రసాయనాల వల్ల దుమ్ము, కాలుష్యం వ్యాపించకుండా ఉండేందుకు బెర్త్‌లను ఆధునీకరించడంతో పాటు, పూర్తిగా కవర్ చేసిన నిల్వ షెడ్లను (జశీజవతీవస ళ్శీతీఱస్త్రవ ూష్ట్రవసం) నిర్మిస్తోంది. సామాజిక బాధ్యత లోనూ అగ్రగామి విశాఖ పోర్ట్ కేవలం పర్యావరణానికే కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా పెద్దపీట వేస్తోంది.

నైపుణ్యాభివృద్ధి, వైద్య రంగాలలో విశేష సేవలు అందించినందుకు గానూ పోర్ట్ ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకుంది.

వరద బాధితులకు అండ: ఇటీవల విజయవాడలో సంభవించిన ముంపు బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 1 కోటి విరాళాన్ని అందజేసింది.

భారీ నిధుల కేటాయింపు: విద్యా ప్రమాణాల పెంపు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం జూ= నిధుల నుంచి ఏకంగా రూ. 78.23 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులలో రూ. 4.31 కోట్లను ఇప్పటికే క్షేత్రస్థాయిలో వివిధ ప్రజా ఉపయోగ కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం విశేషం.

## బాలరాజుకు పవన్ మాస్ వార్నింగ్

**ఏలూరు :** పోలవరం రాజకీయాల్లో ఒక్కసారిగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో.. ఈ మధ్య జనసేనాని పవన్ వన్ టు వన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మాములుగా రివ్యూలు అంటే నియోజకవర్గాల అభివృద్ధిపై జరుగుతాయ్. ఐతే వివాదాలపై ఎమ్మెల్యేకు క్లాస్ తీసుకున్న పవన్.. వాటిని సెట్‌రైట్ చేసుకునేందుకు నాలుగు వారాల డెడ్‌లైన్ ఇచ్చారు. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. నాలుగు వారాల్లో బాలరాజు అంతా క్లియర్ చేసుకుంటారా.. ఒకవేళ చేసుకోకపోతే పరిస్థితి ఏంటి.. అసలు ఆయనకు ఎందుకు పవన్ డెడ్‌లైన్ విధించారు.. ఆయన చుట్టూ ఉన్న వివాదాలు ఏంటి అని ఏపీ రాజకీయాల్లో డిస్కషన్ కనిపిస్తోంది.పంచాయితీల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం 147 కోట్ల నిధులు కేటాయించగా.. క్షేత్రస్థాయిలో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలుస్తోంది. దీనిపై పవన్ నిలదీసినట్లు తెలుస్తోంది. నిధుల కేటాయింపు, టెండర్ల వెనక తప్పులు జరిగాయని విపక్షాలతో పాటు సొంత పార్టీలోనే ఆరోపణలు వినిపించడం పవన్‌కు కోపం తెప్పించింది. దీంతో నాలుగు వారాల్లో పనులు స్పీడప్ కావాలని.. ఆరోపణలకు చెక్ పెట్టాలని.. నాలుగు వారాల డెడ్‌లైన్ పెట్టి ఎమ్మెల్యేకు పవన్ అల్టిమేటం జారీ చేశారని టాక్.చిర్రి బాలరాజుకు కేవలం ఆర్థిక, రాజకీయ చిక్కులే కాదు.. కుటుంబం నుంచి అంతకు మించిన తలపోటు ఉందనే చర్చ నడుస్తోంది. ఆయనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలు..జనసేన ప్రతిష్టను మసకబారుస్తున్నాయని.. సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. పవన్ కల్యాణ్‌తో భేటీలో ఫ్యామిలీ మేటర్ చుట్టూ కూడా గట్టిగానే చర్చకు జరిగిందని తెలుస్తోంది. వ్యక్తిగత వ్యవహారాలు, కుటుంబ వివాదాలతో.. పార్టీ ఇమేజ్ దెబ్బతినకూడదని.. ఆ గొడవలను 4 వారాల్లోగా పూర్తిగా చక్కదిద్దుకోవాలని పవన్ వార్నింగ్ ఇచ్చారట.ఇక అటు ఎమ్మెల్యే బాలరాజును టార్గెట్ చేస్తూ అధిష్టానానికి రోజుకో ఫిర్యాదు వెళ్తోందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో తన గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్లు, ద్వితీయ శ్రేణి నాయకులను.. బాలరాజు పక్కన పెట్టేశారట.

# రూ.17.86 లక్షల సి.సి. డ్రైన్ పనులను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

**అంకుశం న్యూస్ ధర్మవరం, జూన్ 05:** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ (33వ వార్డు) లో రూ.17.86 లక్షల వ్యయంతో చేపట్టిన సి.సి. డ్రైన్ పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి అస్వచ్ఛ ధర్మవరంగా మారిన పట్టణాన్ని తిరిగి స్వచ్ఛమైన, హరితమైన ధర్మవరంగా మార్చేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ధర్మవరం పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో దాదాపు రూ.1.25 కోట్ల వ్యయంతో వివిధ ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే రామనగర్, సాయినగర్, మారుతీనగర్, దుర్గానగర్ వంటి ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టామని, కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టి దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడమే కాకుండా అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నేపథ్యంలో సుమారు రూ.1 కోటి నిధులతో డీసిల్టింగ్ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమస్యలను గణనీయంగా తగ్గించగలిగామని మంత్రి వివరించారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో పూర్తిస్థాయిలో గుర్తించి నివేదిక రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా అవసరమైన నిధులు సమకూర్చి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



పట్టణంలోని వార్డులలో ప్రజలతో నిత్యం మమేకమవుతూ సమస్యలను గుర్తించే దిశగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (=ాదీ) పనులపై మాట్లాడుతూ... భూసేకరణ పరిహారం సమస్యల కారణంగా పనులు ఆలస్యమైనప్పటికీ వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరిహారాన్ని రూ.20 కోట్ల నుండి రూ.32.60 కోట్లకు పెంచడం ద్వారా అదనంగా రూ.12.60 కోట్ల పరిహారం అందించేలా చర్యలు చేపట్టామని వివరించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్.ఓ.బి పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ధర్మవరం చెరువును సుందరీకరించే ప్రణాళికలు కూడా ఉన్నాయని, ప్రజలు కుటుంబాలతో కలిసి సాయంత్రం వేళల్లో ప్రశాంతంగా గడిపేలా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీనికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హరిత ధర్మవరం నిర్మాణ లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నామని, ప్రజలు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే స్వచ్ఛమైన, పచ్చని ధర్మవరం నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# ధర్మవరం టీడీపి ప్రత్యేక సమావేశం

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 5:** ధర్మవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ, రూరల్ మండలాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, కో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్స్, వార్డ్ కమిటీ అధ్యక్షులతో పాటు ముఖ్యనాయకులతో ఎస్ఐఆర్‌పై చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఈనెల 15వ తేది నుంచి చేపట్టనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ సూచించడం జరిగింది. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుంది.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారు. ఎస్ఐఆర్ జరుగుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.

జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుంది. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది. ఓట్ల ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోన్న క్రమంలో... ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించడం రాజకీయ పార్టీగా మన ప్రాథమిక బాధ్యత. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకం.



గడిచిన ఎన్నికల్లో పని చేసిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా మనం పని చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ గారి పర్యటన, మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశాం..దీని ద్వారా ధర్మవరంలో పార్టీ సత్తా ఏంటన్నది తెలిసింది. ఇప్పుడు ఎస్ఐఆర్‌ను కూడా అంతే సీరియస్ తీసుకుని పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లోరాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ టీడీపి నాయకులు కమతం కాటమయ్య కొత్త పేట కు చెందిన టీడీపి యువనేత సందా రాఘవ శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, బి. మహేష్ చౌదరి ఎన్. ఫణి కుమార్, కిరోసిన్ పోతలయ్య అంబటి సనత్ తలారి రమేష్ వంట రమేష్ తలారి చంద్ర మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడి, కాలుస్యాన్ని నివారిద్దాం

- జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి. ఓబులేసు

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 05:** పర్యావరణాన్ని కాపాడుకొని కాలుష్యాన్ని నివారిద్దామని,ప్రతి ఒక్కరు అమ్మకు గుర్తుగా మొక్కలు నాటి కాపాడుకుందామని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకు నాగమల్లి.ఓబులేసు పేర్కొన్నారు.జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో, శాంతి ప్రకృతి ఫౌండేషన్ సహకారంతో రైతులకు ఉచిత నిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై పాల్గొన్నారు.రైతుల ఆదాయ వృద్ధి, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు సంవత్సరాల వయస్సు కలిగిన, ఆరోగ్యవంతమైన, పూతకు వచ్చిన నాణ్యమైన నిమ్మ మొక్కలను రైతులకు పంపిణీ చేశారు.ఈ




సందర్భంగా జై కిసాన్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నాగమల్లి.రజిని కుమారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె స్వయంగా ప్రతి రైతుకు నిమ్మ మొక్కను అందజేశారు."తల్లి పేరుమీద ఒక మొక్క" అనే లక్ష్యంతో రైతులకు మొక్కలను పంపిణీ చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలను స్వీకరించిన ప్రతి రైతు తమ వ్యవసాయ క్షేత్రంలో తప్పనిసరిగా నాటి, వాటిని సంరక్షించి పెంచాలని సూచించారు. "ఒక రైతుకు -- ఒక మొక్క, తల్లి పేరుమీద ఒక మొక్క" అనే సందేశంతో అందజేసిన ఈ మొక్కలు భవిష్యత్తులో రైతులకు అదనపు ఆదాయాన్ని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు రజిని కుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "తల్లి పేరుమీద ఒక మొక్క నాటి, భూమాతను పచ్చగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు. రైతులు ప్రకృతిని కాపాడుతూ వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు చరణ్,మనస్వి,అక్రశీత్,ఋషి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్ 05 :** ఆర్‌ఆర్‌ఆర్ కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డి.హీరేహాల్ మండలం హుళికల్ గ్రామం వద్ద మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఆర్‌ఆర్‌ఆర్ (రిపేర్స్ రెన్నోవేషన్ అండ్ రెస్టోరేషన్) పథకం కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణాన్ని, పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జలధార కార్యక్రమం కింద లింక్ ఫీడర్ చానల్స్ పనులు అన్నీ కూడా చేపట్టాలని ఆదేశించారు. ఇందులో అధికారులు, రైతులు కూడా భాగస్వామమై పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డిఈ గీతాలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, తహసీల్దార్, ఎంపిడిఓ, మైనర్ ఇరిగేషన్ జెఈలు, ఎండబ్ల్యుఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎంపీడీవో అంజనప్ప

**అంకుశం న్యూస్, నల్లమాడ,జూన్ 5:**సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండలంలో పుట్టపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో అంజనప్ప,తెలుగుదేశం నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంజనప్ప,మండల కన్వీనర్ మైలేజ్ శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు,మాట్లాతూ మనం పకృతిని రక్షించినప్పుడు మనల్ని రక్షిస్తుంది,ప్రతి చెట్టు ప్రాణ వాయువు, నీటిని ఆధార్ చేయండి జీవాలను కాపాడండి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచండి, అడవులను రక్షించాలి, అడవి సంపదను కాపాడాలి,పకృతి మన సంపద,పర్యావరణానికి రోజురోజుకు ముప్పు పెరుగుతున్న నేపద్యంలో ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది,ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం,మన ఇల్లు మన పరిసరాలు శుభ్రంగా ఉండేలా సంకల్పిద్దాం,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రేపటి భవిష్యత్తును కాపాడుకుందామని, వారు అందరికీ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు న్నారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీడీవో దేశం గానీ అంజనప్ప, పంచాయతీ సెక్రెటరీ దాదాసాబ్, మండల కన్వీనర్ మైలే శంకర, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ల రవీంద్ర, అరవింద్ బాబు, డైరెక్టర్లు మణి కుమారి, నాగే నాయక్, పల్లపు శ్రీరాములు, నాగేంద్ర, ఆటో బాషా, పారిశుద్ధ కార్మికులు అలంక నరసింహులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విడపనకల్ తహసిల్దార్గా బి.వెంకటేశ్వరమ్మ

**అంకుశం న్యూస్ విడపనకల్ జూన్ 4** :విడపనకల్ మండలం తాసిల్దార్ గా బి.వెంకటేశ్వరమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పెద్దవడుగూరు మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తు పదోన్నతి పై విడపనకలకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.వెంకటేశ్వరమ్మను మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. మండల ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని తాసిల్దార్ తెలిపారు. అంతకుముందు కార్యాలయం సిబ్బంది కూడా పుష్పబిచ్చాలు అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హనుమంతప్ప ,ఉండబండ. వన్నూరు స్వామి, సినిమా రామాంజనేయులు, ధనుంజయ్య,కొత్తకోట.రంగస్వామి, నాగరాజు ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ధర్మవరం పద్మ తిరుమలేష్

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 5:** రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ మాసా కొదండ రామ్ శు క్రవారం నాడు సత్యసాయి జిల్లా పద్మశాలి అధ్యక్షులు గా పద్మ తిరుమలేష్ ను నియమించడం జరిగింది ఈ సందర్భంగా ..తిరుమలేష్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి అ పదవి ఇచ్చించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ..తాను ఈ పదవి కి న్యాయం చేస్తానని తిరుమలేష్ తెలిపారు



## డ్వాక్రా మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి




**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 5:** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు, పొదుపు చేసుకున్న నిధులపై సరైన అవగాహన కలిగి ఉండాలని రాప్తాడు ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) భానురేఖ, వెలుగు ఏపీఎం సునీత పిలుపునిచ్చారు. శుక్రవారం రాప్తాడు పంచాయతీ పరిధిలోని బాలాజీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మన డబ్బులు – మన లెక్కలుఅనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు ప్రధాన వీధుల గుండా మహిళలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కల్పిస్తున్న ఆర్థిక చేయూతను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘాల్లోని ప్రతి పైసాకు సంబంధించిన లెక్కలు పారదర్శకంగా ఉండాలని, పొదుపు మొత్తాన్ని ఉత్పాదక రంగాల్లో పెట్టుబడిగా పెట్టి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. డిజిటల్ యుగంలో తమ మొబైల్ యాప్‌ల ద్వారా గ్రూపుల లెక్కలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ 'మన డబ్బులు – మన లెక్కలు' యాప్ మరియు విధానాలపై పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ ఉమాదేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకర్ల సుశీల, బాలాజీ గ్రామైక్య సంఘం ప్రతినిధులు, వివిధ డ్వాక్రా సంఘాల లీడర్లు, పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల కోసమే శిక్షణ

-సీడీపీఓ ఉమాశంకరమ్మ



**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 5:** చిన్నారుల్లో ఉండే శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి మెరుగైన భవిష్యత్తును అందించడానికే అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ ఏఐ శిక్షణ ఇస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ ఉమాశంకరమ్మ తెలిపారు. శుక్రవారం రాప్తాడు జడ్పీహెచ్ఎస్ లో 'నవచేతన ఏఐ యాప్ వినియోగంపై ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ ఆధునిక సాంకేతిక శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి చిన్నారి ఆరోగ్యం, అభివృద్ధిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, ఎదుగుదల లోపాలకు సంబంధించిన వివరాలను నవచేతన యాప్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సీహెచ్ఓ శివప్రసాద్, శివప్రసాద్ ఎం.ఎల్.హెచ్.పి నూరిజుహా మాట్లాడుతూ.. నవచేతన యాప్ ద్వారా 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులలో కనిపించే 4డి లోపాలను ముందే గుర్తించవచ్చన్నారు. పిల్లల వయస్సుకు తగ్గ ఎదుగుదల మైలురాళ్ల (మైల్‌స్టోన్స్) ప్రాముఖ్యతను వివరిస్తూ, లోపాలున్న పిల్లలకు ఆర్బీఎస్‌కే రిఫరల్ సేవల ద్వారా తదుపరి ఉచిత వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లీలావతి, శ్రీవాణి, జాన్సీ రాణి పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ప్రభుత్వం కిశోర వికాసం అవగాహన తరగతులు

**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 05:** వేసవి సెలవుల్లో ప్రభుత్వం 11 నుండి 18 సంవత్సరాల వయసు గల బాల,బాలికలకు కిశోర వికాసం పేరిట ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, అవగాహన శిబిరాలను నిర్వహిస్తుంది. శుక్రవారం కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా అనపర్తి టీటీడీ కల్యాణ మండపం ఏరియా అంగన్వాడీ సెంటర్లో(కోడ్ నెంబర్ (270) బాల,బాలికలకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక రుగ్మత నిర్మూలన, బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీరాబాయి, వర్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం లో మొక్కలు నాటిన మంత్రి సత్య కుమార్

**అంకుశం న్యూస్ ధర్మవరం, జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపును స్ఫూర్తిగా తీసుకొని తన మాతృమూర్తి శ్రీమతి నాగుభాయమ్మ గారి పేరిట మంత్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ, తెలుగు ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ప్రకృతి, పర్యావరణం మానవ జీవితంలో అత్యంత కీలకమైన భాగాలని పేర్కొన్న మంత్రి, ప్రస్తుతం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ సంక్షోభాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం ఆరోగ్యపరంగానే కాకుండా ఆర్థిక రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. చెట్లు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని చిన్ననాటి నుంచే మనం చదువుకున్నప్పటికీ, ఆధునికీకరణ, అర్బనైజేషన్ పేరుతో చెట్లను విచక్షణారహితంగా తొలగించడం వల్ల నేడు అనేక రకాల ఆరోగ్య సమస్యలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అకాల వర్షాలు, కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతిని రక్షించుకోవాలంటే చెట్లను



నాటడం, వాటిని సంరక్షించడం తప్పనిసరి అని తెలిపారు. తల్లి మన జీవితంలో ఎంత పవిత్రమైనదో, చెట్టు కూడా అంతే పవిత్రమైనదని పేర్కొంటూ, ప్రజల భావోద్వేగాలకు దగ్గరగా ఉండేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు, ప్రజలు కూడా భాగస్వాములై తమ ఇళ్లలో, కార్యాలయాల్లో, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గంలో ఫారెస్ట్ శాఖతో కలిసి పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామని, కదంబం సహా వివిధ రకాల నీడనిచ్చే, ఫలాలను ఇచ్చే చెట్లను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో వాటిని నాటాలని కోరారు. గతంలో ఖాళీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి చెత్త, కంప మొక్కలను తొలగించి అనేక ప్రాంతాల్లో పార్కుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా ప్రజలను భాగస్వాములుగా చేసుకొని మొక్కల నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలోనూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకానికి అనుకూల వాతావరణాన్ని వినియోగించుకునే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన ధరలపై ప్రభావం పడుతున్న సమయంలో ఇంధన పొదుపు చర్యలు కూడా అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణానికి ప్రాధాన్యం ఇస్తున్నారని, అందరూ అలాంటి అలవాట్లను ప్రోత్సహించాలని కోరారు. ఇదే సమయంలో ఆరోగ్య పరిరక్షణలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 7 నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. పోలీసులు, వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, రైతులు, మత్స్యకారులు తదితర వర్గాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. యోగాతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలి సాధ్యమవుతుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షిద్దాం... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అంకుశం న్యూస్, పుట్టపర్తి,జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుట్టపర్తి ఎద్దులకొండలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,అటవీ శాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా మన కర్తవ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన,హరితమైన పుట్టపర్తి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత కోసం విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు



ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి స్వచ్ఛ హరిత పుట్టపర్తిగా మారుద్దామని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేద్దామని కోరారు. కాలుష్యాన్ని నివారించి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు.జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కోటి మొక్కల నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ,అధికారులు, పర్యావరణ ప్రేమికులు కలిసి "స్వచ్ఛ హరిత ఆంధ్రప్రదేశ్"సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి సోషల్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసులు డిఆర్డిఏ వెలుగు పీడి నరసయ్య డ్రామా పీడీ ప్రసాద్,కూటమి పార్టీల నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,రామారావు ,గంగాధర్ నాయుడు,జయప్రకాష్ , కృష్ణప్రసాద్ ,బేకరీ నాయుడు ,సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా

# సర్ నిర్వహణ చేపట్టాలి: డిఆర్ఓ మలోలా

**అంకుశం న్యూస్, అనంతపురము, జూన్ 05 :-** ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, ఖచిత్వంతో కూడిన పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ (రా×=) నిర్వహణ ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోలా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా జిల్లాలోని ఈఆర్ఓలు మరియు ఎఈఆర్ఓ, ఈడిటిలు, బిఎల్ఓలకు సర్-2026 ప్రక్రియపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మరియు డిప్యూటీ ఎలక్షన్ అధికారి మలోలా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని పేర్కొన్నారు. ఓటర్ల మ్యాపింగ్ లో ప్రతి విషయం పారదర్శకంగా విధులను నిర్వర్తించాలని తెలియజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత



కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే సమయంలో బీఎల్‌వోలు తమ వద్ద తగినన్ని ఫారం-6, 7, 8 తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్టంగా 1200 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగాలన్నారు. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. ఎన్ని మోరేషన్ పబ్లికేషన్ ఆఫ్ డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ క్లీన్ అండ్ అబ్జెక్షన్స్ డిస్పోజల్ ఫైలింగ్, నోటీసు పంపడం వాటి డిస్పోజలు మరియు ఫైనల్ వాటర్ జాబితా ప్రచురణ ఈ ప్రక్రియ అన్ని గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. 2002 -05 ఓటర్ల జాబితాను మరియు 2025 ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకొని మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యగేశ్వరి దేవి, ఎన్నికల సెక్షన్ డిటి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో నకిలీ వైద్యుడి క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడి

**హనుమకొండ** హనుమకొండ జిల్లా యేనుగులగడ్డ ఇంద్రానగర్‌లో నకిలీ వైద్యుడి క్లినిక్‌పై డీసీఏ అధికారుల దాడి.బత్తుల రాజు కుమార్ అనే వ్యక్తి సరైన అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తింపు.ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు. మొత్తం 41 రకాల



మందులు, అందులో 35 రకాల ఇన్‌స్టిట్యూషనల్ సప్లై మందులు గుర్తింపు.యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు,నొప్పి నివారణ మందులు,ఐవీ ఫ్లూయిడ్స్, బీపీ మందులు స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మందుల విలువ సుమారు రూ.10,000.క్లినిక్‌లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ల వినియోగం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని డీసీఏ హెచ్చరిక. మందుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపిన అధికారులు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీఏ వెల్లడించింది.లైసెన్స్ లేని వ్యక్తులు, క్వాక్‌లకు మందులు సరఫరా చేసే డీలర్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక.

## వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లతో: జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం

**సిద్దిపేట :** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఫార్మసీ రిజిస్ట్రీ రోజు వారి టార్గెట్ పెట్టుకుని పూర్తి చెయ్యాలని ఏఈ ఓలను, ఫార్మసీ రిజిస్ట్రీ మానిటర్ చెయ్యాలని ఏఓ, ఏడి ఏ లను ఆదేశించారు. ఫార్మసీ రిజిస్ట్రీ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలు రైతులకు




అందించడం జరుగుతుందని తెలిపారు. ఏఓ పరిధిలోనీ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో 50 శాతం సన్న వడ్లు అమ్మేలాగా చూడాలని సన్న వడ్లను పెద్ద ఎత్తున ప్రమోట్ చెయ్యాలని ఆదేశించారు. గ్రామ సభలో రైతు సభలో సన్న వడ్లు పండించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.ప్రతి సారి వరి సాగు ఒక్కటే పండించడం ద్వారా భూమి సారం తగ్గుతుందని పంట మార్పిడి వైపు ప్రతి రైతు ఆలోచన చెయ్యాలని, వాణిజ్య పంటలు, చిరు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులను ప్రేరేపించాలని, తద్వారా రైతులు లాభం పొందడమే కాకుండా భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు

## 7న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

**అనంతపురం జిల్లా, అంకుశం, జూన్: 5:** అనంతపురం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 7న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సి. వెంకటేశులు తెలిపారు. నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. ఈ పోటీలలో కిడ్స్, సబ్ జూనియర్,క్యాడేట్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలకు పోటీలు



నిర్వహించినట్లు తెలిపారు .ఆసక్తి ఉన్న క్రీడాకారులు జూన్ 7న ఉదయం 9 గంటలకు స్టేడియంలో హాజరు కావాలని కోరారు.

## వైసీపీ వీడి 12 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**అంకుశం న్యూస్, కదిరి,జూన్ 5:** శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గం, దిగువ తొట్టిపల్లి గ్రామపంచాయతీలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మబ్బువారి పల్లి కి చెందిన 12 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మరింత అభివృద్ధి కొరకు టిడిపిలో చేరినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 6వ తేదీన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం..

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్ 05 :** అనంతపురం కలెక్టరేట్ లో ఈనెల 6వ తేదీన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం 10:30 గంటలకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు హాజరుకావాలని కోరారు.

## వినుకొండ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**హైదరాబాద్ :** వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ జీవోల వ్యవహారంలో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆయన తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్నట్లు అందిన పక్కా సమాచారంతో సైబరాబాద్ స్పెషల్ టీమ్ అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకుంది. అనంతరం హైదరాబాద్‌కు తరలించి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కీలక నేత ఇలా పక్క రాష్ట్రంలో దొరకడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన గండిపేట పరిధిలో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు అండ్ గ్యాంగ్ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు , ల్యాండ్ డాక్యుమెంట్లను సృష్టించి ఈ ల్యాండ్ కబ్జాకు తెరలేపారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ 10 ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 1,500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంత భారీ మొత్తంలో నకిలీ పత్రాలతో ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడటం సైబరాబాద్ పరిధిలోనే అతిపెద్ద భూకుంభకోణాలలో ఒకటిగా నిలిచిందిగండిపేట భూమికి సంబంధించిన నకిలీ దస్తావేజుల వ్యవహారంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణలోనే బొల్లా బ్రహ్మనాయుడు ప్రధాన సూత్రధారి అని తేలడంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యారు. అయితే సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆయనను కాంచీపురంలో ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్న తరుణంలో, ఇప్పుడు తెలంగాణలో కూడా కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వినుకొండ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బ్రహ్మనాయుడు.. హైదరాబాద్‌లో ఇంతటి భారీ ల్యాండ్ స్కామ్‌కు పాల్పడ్డారనే వార్త వినుకొండ స్థానిక పాలిటిక్స్‌ను కూడా షేక్ చేస్తోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సైబరాబాద్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసారు. సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రకటించిన నిల్వలనుంచి సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు ఎలా మాయమైంది ? తాజాగా 1600 కోట్ల బొగ్గును రేవంత్ రెడ్డి మాయం చేశారు. స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారు. 1600 కోట్ల విలువ చేసే బొగ్గు ఏమైందో వెంటనే తేల్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ గా మారింది. నైని కుంభకోణం నుంచి మొదలుకొని? వందల అక్రమాల విషయంలో కేంద్రం నుంచి స్పందన లేదు. నిలువలు తనిఖీ చేసే బొగ్గు గనుల శాఖ కానీ?కాగ్ అధికారులు కానీ ఇప్పటిదాకా ఎందుకు తనిఖీలు చేపట్టలేదు. ఈ అంశాన్ని మా పార్టీ లేవనెత్తినా కేంద్రం నుంచి స్పందన లేదు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ప్రకృతి మనకు జీవనాధారం, స్ఫూర్తి, భవిష్యత్తుకు మార్గదర్శకం. నేడు వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని ఒక సందేశంలో పేర్కొన్నారు. ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు